దామగుండంపై కొండంత అబద్ధం

మొదటిపేజీ తరువాయి...

గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆరోపించారు. వాళ్లు చేసిన కేటాయింపులు తుదిదశలో ఉంటే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నౌకాదళ అధికారులకు అప్పగించామని చెప్పుకొచ్చారు. రాష్ట్ర మంత్రి స్వయంగా ఇలా మాట్లాడటంపై స్థానికులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. దామగుండంలో వీఎల్ఎఫ్ రాడార్ కేంద్రం ప్రతిపాదనలు, అనుమతుల ప్రక్రియ మొత్తం జరిగిందే కాంగ్రెస్ హయాంలో అని దామగుండం పరిరక్షణ వేదిక ప్రతినిధులు ఆధారాలతో సహా చెప్తున్నారు. 2010లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే అనుమతుల ప్రక్రియ మొత్తం జరిగిందని తెలిపారు. ఒకవైపు ఇక్కడ రాడార్ కేంద్రం రావడం తమ గొప్పేనని చెప్తూ.. అడవుల బదిలీ జరిగింది బీఆర్ఎస్ సమయంలో అని, మాజీ మంత్రి కేటీఆర్ పరిగికి వెళ్లి దామగుండం పరిరక్షణ వేదిక వారితో మాట్లాడటం సరికాదని మంత్రి కొండా సురేఖ అనడం గమనార్హం. గత ప్రభుత్వం చేసిన ప్రతి నిర్ణయంపై లోతుగా సమీక్షలు చేస్తున్న ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, దామగుండం అటవీ భూముల కేటాయింపుపై ఎందుకు సమీక్ష చేయలేదని దామగుండం వాసులు ప్రశ్నిస్తున్నారు. అధికారం చేపట్టిన కొద్ది రోజుల్లోనే సీఎం రేవంత్‌రెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి జనవరి 10వ తేదీన చకచకా నౌకాదళ అధికారులను పిలిపించుకొని దామగుండంపై ప్రకటన చేశారు. 24వ తేదీన అధికారికంగా భూమార్పిడి పత్రాలను, రాడార్ కేంద్ర నిర్మాణ అనుమతుల పత్రాలను కూడా అందజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత అత్యంత వేగంగా అమలు చేసిన ఏకైక పని దామగుండం రాడార్ కేంద్రమే కావడం గమనార్హం.

file no 8-46\2011 FC తేదీ 15.01.2014 ద్వారా నౌకాదళ విభాగం పంపిన లేఖను కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. 1,174 హెక్టార్ల భూమిని నౌకాదళ అవసరాలకు కేటాయించాలని నిర్ణయించింది. అప్పుడు కూడా కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీనే.

Rc No 42436\2011\F1- తేదీ 21.03.2011న రాష్ట్రపీసీసీఎఫ్ కేంద్రపర్యావరణ శాఖకు నౌకాదళ విభాగం పంపిన ప్రతిపాదనలపై లేఖ రాయడం, రాష్ట్రం రాసిన లేఖను అదే ఏడాది ఏప్రిల్ 15వ తేదీన అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వానికి అనుమతుల కోసం పంపడం జరిగింది.

LR.NO K\0167\VLF\AP\KARAN- తేదీ 07.09.2010న విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండర్ కార్యాలయం రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. వికారాబాద్ అటవీ ప్రాంతంలో వీఎల్ఎఫ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పింది. అప్పుడు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీ.

ముఖ్యమంత్రి జిల్లాలోనిదే

సీఎం రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం వికారాబాద్ జిల్లా పరిధిలోనే ఉన్నది. ఆయన జిల్లాలోనే ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టుపై సీఎం అయిన తర్వాత కూడా నిర్ణయం తీసుకోవడం అనుమానాలకు తావిస్తున్నది. పైగా 2014 నుంచి 2018 వరకు పరిగి నుంచి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి తిరిగి ఇప్పుడు మరోసారి ఎమ్మెల్యే కావడం, ఆగమేఘాలపై ఆయన నేవీ అధికారులను సీఎం వద్దకు తీసుకొచ్చి కలిపించడం, ఆ వెంటనే జనవరి 24న సీఎం నిర్ణయం తీసుకోవడం చకచక జరిగిపోవడం వెనుక మత లబేంటని బాధితులు ప్రశ్నిస్తున్నారు.

ప్రజాభిప్రాయ సేకరణ చేశారా?

రాడార్ కేంద్రం ఏర్పాటుపై స్థానికుల్లో తలెత్తుతున్న అనుమానాలను తీర్చే ప్రయత్నమే ప్రభుత్వం చేయలేదు. కనీస ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే భూములు అప్పగించింది. పదేండ్ల క్రితం పరిగి ఎమ్మెల్యేగా రామ్మోహన్‌రెడ్డి ఉన్నప్పుడు కొన్ని గ్రామాల్లో ప్రజాభిప్రాయం, గ్రామ తీర్మానాల పేరుతో ఒక ప్రహసనం చేశారు. తూతూ మంత్రంగా అక్కడి సర్పంచులు, వార్డు సభ్యులతో సంతకాలు తీసుకున్నారు. సంతకాలు పెట్టేటప్పుడు వారికి అక్కడ ఏం వస్తుంది? ఏముంటుందన్నదానిపై స్పష్టత లేదు. పదేండ్ల తర్వాత అయినా మరోసారి గ్రామసభలు పెడితే బాగుండేదన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

అక్కడ అడవి లేదా?

వికారాబాద్- దామగుండంలో అడవి లేదని మంత్రి చెప్పడంపై స్థానికులు మండిపడుతున్నారు. రాడార్ సెంటర్ కోసం 12 లక్షల వృక్షాలను తొలగించాల్సి వస్తుందని సాక్షాత్తు రాష్ట్ర పీసీసీఎఫ్ తెలిపారు. మంత్రి మాత్రం చెట్లు లేనిచోట రాడార్ సెంటర్ పెడుతున్నారని చెప్పడం దారుణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. అలాగే, కాంపా నిధులను నేవీ అధికారులు జమ చేశారని చెప్తున్నారు.

డబ్బులు జమ చేస్తే సరిపోదు.. ప్రత్యామ్నాయ అడవులను వాళ్లు పెంచాల్సి ఉంటుంది. అలా ఎప్పుడు, ఎక్కడ పెంచారన్నదానిపై స్పష్టత లేదు. రాడార్‌ను గడ్డి మైదానాల్లో మాత్రమే పెడుతున్నానమని, చెట్ల తొలగింపు లేదని పరిగి ఎమ్మెల్యే మీడియాతో చెప్పారు. ఇదే ఎమ్మెల్యే ఇటీవల పూడూరు మండల కేంద్రంలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని అసలు అక్కడ రాడార్ కేంద్ర ఏర్పాటు పాపం బీఆర్ఎస్ సర్కారుదేనని చెప్పడం గమనార్హం. ఎమ్మెల్యే కూడా పూటకో మాట మారుస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ప్రజామోదం లేకపోవడంతోనే ముందుకు వెళ్లని బీఆర్ఎస్..

దామగుండంలో రాడార్ కేంద్రం ఏర్పాటుపై మొదటి నుంచీ స్థానికుల్లో తీవ్ర వ్యతిరేకత ఉన్నది. రాడార్ కేంద్రం వద్దని అనేక విజ్ఞాపనలు రావడం, స్థానికులు న్యాయస్థానాలకు కూడా వెళ్లడంతో కేసీఆర్ ప్రభుత్వం రాడార్ కేంద్ర ఏర్పాటు అంశంపై ముందుకు వెళ్లలేదు.

సమీప బడుల్లోనూ టీచర్లు బోధించాలి

- అవసరమున్నచోటల్లా పనిచేయాలి
- పనికిరాని ప్రోగ్రాంలతో హడావుడి వద్దు: ముఖ్య కార్యదర్శి వెంకటేశం
- పాఠశాల విద్యశాఖ పై సమీక్ష

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ) : టీచర్లు అవసరమైతే తమ సమీపంలోని బడికెళ్లి బోధించాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం సూచించారు. తమ సేవలను అవసరమున్న చోటల్లా వినియోగించాలని చెప్పారు. ఒక బడిలో పనిచేస్తున్న టీచర్ మరోచోట రెండురోజులు బోధించడం వల్ల నష్టమేమీ ఉండదని, దీని ద్వారా ఆయా బడుల్లోని విద్యార్థులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్‌హెచ్చార్డీలో పాఠశాల విద్యాశాఖపై మంగళవారం నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో ఆయన మాట్లాడుతూ... సబ్జెక్టు టీచర్లు లేని చోట సమీప బడి టీచర్ బోధించడం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రయత్నించాలే.. తప్ప పనికిరాని కార్యక్రమాలతో హడావిడి చేయొద్దని సూచించారు. విద్యార్థులకు చదువురావడం ముఖ్యమని ఈ దిశగా అంతా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రాథమిక విద్య పటిష్టంగా ఉన్నచోటే నిర్మాణాత్మక ఫలితాలొస్తున్నాయని చెప్పారు. సమావేశంలో విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన, అడిషనల్ డైరెక్టర్లు కృష్ణారావు, కే లింగయ్య, గాజర్ల రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో టెన్షన్ తొలగించే టెలిమానస్

- అందుబాటులో రెండు టోల్‌ఫ్రీ నంబర్లు

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ) : పరీక్షల వేళ విద్యార్థుల్లోని భయం, టెన్షన్‌ను తొలగించేందుకు ఇంటర్‌బోర్డు చర్యలు చేపట్టింది. ఈ సమయంలో వారిలో భరోసా నింపేందుకు 'టెలిమానస్' సేవలను అందుబాటులోకి తెచ్చింది. వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ సేవలను ఇంటర్ విద్యార్థులు వినియోగించుకోవచ్చని ఇంటర్ బోర్డు సెక్రటరీ శృతిఓజా మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు. ఇంటర్ పరీక్షలు ఫిబ్రవరి 28 నుంచి ప్రారంభంకానున్నాయి. పరీక్షలు సమీపించడంతో విద్యార్థులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు. ఇలాంటి వారు టెలిమానస్ 14416, 1800 -914416 టోల్ ఫ్రీ నెంబర్లను ఆశ్రయించవచ్చని శృతి ఓజా తెలిపారు. దీంతోపాటు రాష్ట్రంలోని అన్ని జిల్లా ప్రభుత్వ దవాఖానల్లో పర్సనల్ సైక్రియాట్రిస్ట్‌ల సేవలను విద్యార్థులు ఉచితంగా వినియోగించుకోవచ్చని సూచించారు.

డీపీహెచ్ ఆఫీస్‌లో ఆంధ్రా ఉద్యోగుల పెత్తనం!

- జూనియర్లకు, అనర్హులకు 'ప్రత్యేక' పదవులు

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ కోఠిలోని డీపీహెచ్ కార్యాలయంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన అధికారులు ఒక్కొక్కరుగా చేరుతున్నారని పలువురు ఉద్యోగులు వాపోతున్నారు. ఇప్పటికే 'ప్రత్యేక' అధికారుల పేరుతో కొందరు ఇక్కడ తిష్ట వేశారని, తగిన అర్హతలు లేకున్నా వారిని నియమించినట్టు ఆరోపణలు ఉన్నాయి. ఆంధ్ర ప్రాంతానికి చెందిన మరో వ్యక్తిని ఇదే కార్యాలయంలో కీలక పోస్టులోకి తెచ్చేందుకు ఇటీవల ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం. ఈ మేరకు సచివాలయంలో ఉన్నతాధికారుల వద్ద ఫైల్ సిద్ధం చేయించినట్టు తెలిసింది. ఇతర సీనియర్లను కాదని ఆయనకు పోస్టింగ్ ఇచ్చేందుకు పావులు కదుపుతున్నట్టు ప్రచారం జరుగుతున్నది. వాస్తవానికి సీనియారిటీ ప్రకారం ఆ పోస్టుకు ఎంపిక కావాల్సిన వ్యక్తి గతంలో తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పనిచేశారు. అయినా ఆయనను పక్కనబెట్టి సంక్షేమ శాఖలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న ఆ ఆంధ్రా అధికారినే తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయనే విమర్శలున్నాయి.

2009లోనే 'రాడార్' ప్రక్రియ

- 2009లోనే 'రాడార్' ప్రక్రియ
- బీఆర్ఎస్ ప్రభుత్వం రాకముందే అనుమతులు
- పరిగి మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి

పరిగి, జనవరి 30: పూడూరు మండలంలో నేవీ రాడార్ కేంద్రం ఏర్పాటు ప్రక్రియ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి విమర్శించారు. 2009లోనే రాడార్ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. మంగళవారం పూడూరు మండలం మన్నెగూడ అతిథిగృహంలో మాట్లాడుతూ ప్రభుత్వం అటవీ భూమిని నేవీకి అప్పగించడం, జీవో జారీ చేయడం తగదని అన్నారు. రాడార్ ఏర్పాటుకు బీఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇవ్వలేదని స్పష్టంచేశారు. 2014లో తెలంగాణ ప్రభుత్వం రాకముందే మొదటి అనుమతులు వచ్చాయని చెప్పారు. అనంతరం పర్యావరణవేత్తలు, శాస్త్రవేత్తలు, పూడూరు మండలంలోని వివిధ గ్రామాల ప్రజల కోరిక మేరకు కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లపాటు రాడార్ కేంద్రాన్ని ఆపిందని వివరించారు. రాడార్ ఏర్పాటుతో ఇక్కడి అడవిలోని 12,12,750 చెట్లను నరికివేయడంతోపాటు 157 రకాల పక్షులు నశించిపోతాయని ఆందోళన వ్యక్తంచేశారు. రాడార్‌తో చుట్టుపక్కల గ్రామాలకు రేడియేషన్ ప్రభావం ఉంటుందని పర్యావరణవేత్తలు చెప్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం జీవో జారీచేసి అటవీ భూమిని నేవీకి అప్పగించడం, రాడార్ నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పడం అనుమానం కలుగుతున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాడార్ కేంద్రం ఏర్పాటుతో ప్రజలకు ఎలాంటి లాభం లేదని, ఈ ప్రాంతం వారికి ఎలాంటి ఉద్యోగాలు రావని తెలిపారు. ఎవరికీ ఇబ్బంది లేని ప్రాంతంలో రాడార్ కేంద్రం ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వం జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాడార్ కేంద్రానికి వ్యతిరేకంగా ప్రజల తరపున పోరాటానికి సిద్ధంగా ఉంటామని తేల్చి చెప్పారు. కోర్టులో తమకు సానుకూలంగా నిర్ణయం వస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లేశం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజహరుద్దీన్, దామగుండం ఫారెస్ట్ ప్రొటెక్షన్ జేఏసీ నాయకులు సదానం దస్వామి, దయానంద్‌గౌడ్, రాజేందర్, దేవానోనిగూడెం వెంకటయ్య, రామన్నమాదిగ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: సీఐటీయూ

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు చేపట్టాలని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం సచివాలయంలో వారు సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగులు, కార్మికులకు కనీస వేతన సవరణ చేపట్టాలని, కొత్తగా ఏర్పడిన జిల్లాల్లో కార్మికశాఖ అధికారులను నియమించాలని కోరారు. కేంద్రప్రభుత్వం విడుదల చేసిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను రాష్ట్రంలో అమలు చేయబోమని బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించాలని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ స్కీంను పునరుద్ధరించాలని కోరారు.

ఇంటర్నేషనల్ స్టాపెండ్ 10 వేలు

- 'ఇంటర్' స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్లలో ఇచ్చేందుకు ముందుకొచ్చిన ఎన్ఎస్‌డీసీ
- ప్రభుత్వం ఆమోదిస్తే స్వల్పకాలిక వృత్తివిద్యాకోర్సుల నిర్వహణ

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని విద్యార్థి, యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్‌డీసీ) ముందుకొచ్చింది. సర్కారు కాలేజీల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నది. ఇంటర్ చదువుతున్న వారితోపాటు డ్రాపౌట్ అయినవారికోసం వీటిని ఏర్పాటు చేసేందుకు సంస్థ చొరవ తీసుకొన్నది. ఎన్ఎస్‌డీసీ ప్రతినిధులు ఇటీవలే ఇంటర్ విద్య అధికారులను కలిసి నైపుణ్యశిక్షణ వివరాలను వెల్లడించారు. ఇందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపితే ఆయా కాలేజీల్లో స్వల్పకాలిక వృత్తి విద్యాకోర్సులను నిర్వహిస్తారు. ఆయా కోర్సుల్లో చేరిన వారికి ఇంటర్న్‌షిప్/అప్రెంటీస్‌షిప్‌కు అవకాశం కల్పిస్తారు. ఇంటర్న్‌షిప్‌కు ఎంపికైతే గరిష్ఠంగా రూ. 10వేల వరకు స్టైపెండ్, పారితోషికం లభిస్తుందని ఎన్ఎస్‌డీసీ వర్గాలు అధికారులకు తెలిపాయి. ఇటీవలికాలంలో నైపుణ్యశిక్షణ లేమితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. కోర్సులు చదివినా.. పట్టాలు పుచ్చుకొన్నా.. ఉద్యోగాలు లభించలేని పరిస్థితి నెలకొన్నది. ఈ నేపథ్యం లోనే ఏడాది, ఆరు మాసాలు, మూడు మాసాల వ్యవధి గల స్వల్పకాలిక కోర్సులను ఎన్ఎస్‌డీసీ నిర్వహిస్తోంది. ఇప్పటికే ఈ విద్యా సంవత్సరం డిగ్రీలో అప్రెంటీస్‌షిప్ ఎంబీడెడ్ కోర్సులను ప్రవేశపెట్టారు. రాష్ట్రంలోని 40 డిగ్రీ కాలేజీల్లో 15కు పైగా కోర్సులు విజయవంతంగా నడుస్తున్నాయి. విద్యార్థులు ఒకవైపు డిగ్రీ చదువుతూనే.. మరోవైపు సంపాదిస్తున్నారు. దీనికి కొనసాగింపుగా ఇంటర్ విద్యలోను ఇలాంటి కోర్సుల నిర్వహణకు ఎన్ఎస్‌డీసీ ముందుకొచ్చింది. ఈ కోర్సులను రాబోయే జూన్ నుంచి అందుబాటులోకి తీసుకొస్తారు. ఇంటర్ ఫెయిలైన విద్యార్థులు సైతం ఈ కోర్సుల్లో చేరవచ్చు. కోర్సు పూర్తయిన తర్వాత సర్టిఫికెట్‌ను జారీచేస్తారు.

ఇంటర్ విద్యలో 'ప్లేస్‌మెంట్ సెల్'

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ) : ఇంటర్ స్థాయిలోనూ విద్యార్థులకు ఉద్యోగాలిచ్చే సంస్థలకు అనుసంధాన కర్తగా వ్యవహరించేందుకు ప్రత్యేకంగా ప్లేస్‌మెంట్ సెల్‌ను ఇంటర్ విద్య కమిషనరేట్ అధికారులు ఏర్పాటు చేశారు. ఈ విభాగానికి ఓ అధికారిని కూడా నియమించారు. ఇంటర్‌విద్యలో సంస్కరణల్లో భాగంగా అకడమిక్ గైడెన్స్ సెల్‌ను ఇటీవలే ఏర్పాటు చేశారు. ఇందులో అకడమిక్, ట్రైనింగ్స్, కెరీర్‌గైడెన్స్, ప్లేస్‌మెంట్స్ వంటి మూడు రకాల విభాగాలున్నాయి. ఇప్పటివరకు వొకేషనల్ కోర్సుల్లోని విద్యార్థులకు అప్రెంటీస్‌షిప్ మేళాలు నిర్వహించి, ఉద్యోగావకాశాలు కల్పించే వారు. ఇక నుంచి ఈ పనులను అకడమిక్ గైడెన్స్‌సెల్‌లోని ప్లేస్‌మెంట్స్ విభాగం పర్యవేక్షిస్తున్నది. పాఠ్యపుస్తకాలు, కరికులం రూపకల్పన, అధ్యాపకులకు వృత్తిపరమైన శిక్షణ వంటి అంశాలను కూడా అకడమిక్ గైడెన్స్ సెల్ పరిశీలిస్తున్నది.

రెవెన్యూలో డిప్యూటేషన్లు రద్దు!

- ఇతరశాఖల నుంచి వాపస్
- మూడేండ్లకు పైబడిన ఉద్యోగుల బదిలీ

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): రెవెన్యూశాఖ పటిష్టంపై ఉన్నతాధికారులు దృష్టి పెట్టారు. ఇతర శాఖల్లో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు, ఉద్యోగులను తిరిగి వెనక్కి రావాలని ఆదేశిస్తున్నారు. ప్రభుత్వం ఇటీవలే అన్ని శాఖలు, విభాగాల్లో డిప్యూటేషన్లు, ఓడీలపై పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలను సేకరించింది. రెవెన్యూ ఉద్యోగులు పలు శాఖల్లో తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. మరోవైపు రెవెన్యూ శాఖలో సిబ్బంది కొరత ఉన్నది. మరోవైపు ధరణి పోర్టల్, భూ సమస్యలు, ధరణి కమిటీకి అనుబంధంగా ప్రత్యేకంగా అధికారులను నియమించాల్సి ఉన్నది. ఈ నేపథ్యంలో డిప్యూటేషన్లను రద్దు చేసి, వారికి రెవెన్యూ శాఖలోనే ఖాళీల్లో పోస్టింగ్ ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఇప్పటికే పలువురు అధికారులను వెనక్కి పిలిపించినట్టు సమాచారం. కొందరిని సొంత పోస్టులో చేరాలని ఆదేశించగా, మరికొందరిని సీసీఎల్ఏకు అటాచ్ చేసినట్టు తెలిసింది. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మూడేండ్లకుపైగా ఒకేచోట పనిచేస్తున్న ఉద్యోగులను బదిలీ చేయాలని ఉన్న తాధికారులు నిర్ణయించారు.

చిన్నజీయర్‌స్వామిని కలిసిన ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్

చినజీయర్‌ను కలిసిన ఆరెస్సెస్ చీఫ్

శంషాబాద్ రూరల్, జనవరి 30: ఆధ్యాత్మిక గురువు చిన్నజీయర్ స్వామిని ముచ్చింతల్‌లోని ఆయన ఆశ్రమంలో మంగళవారం ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భాగవత్ కలిశారు. ఈ సందర్భంగా చిన్నజీయర్ స్వామి ఆశీర్వాదం తీసుకొని అక్కడే ఉన్న వేంకటేశ్వరాలయంలో భాగవత్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు పలువురు జీయర్‌స్వామిని కలిశారు.

టీచర్ల బదిలీలు చేపట్టాలి: ఎమ్మెల్సీ అలుగుబెల్లి

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ) : టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన సచివాలయంలో సీఎంను కలిసి పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులుగా అప్‌గ్రేడ్‌చేసిన పండిత, పీఈటీల పదోన్నతులను కూడా టీచర్ల పదోన్నతుల షెడ్యూల్లోనే పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు. మాడల్ స్కూల్ టీచర్ల బదిలీలు, పదోన్నతుల ప్రక్రియలో కోర్టు ఆటంకాన్ని తొలగించాలని కోరారు. స్కూజ్ బదిలీలు, కొత్త జిల్లాల్లో స్థానిక బదిలీలు చేపట్టాలని విన్నవించారు. కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులకు మినిమం టైం బేసిక్ పేను వర్తింపజేయాలని వినతిపత్రంలో కోరారు.

చాక్లెట్ల మాటున గంజాయి రవాణా

- ఖమ్మంలో బస్సు తనిఖీలో పట్టుబడిన మహారాష్ట్ర మహిళలు
- 8 కిలోల సరుకు, మరో 3 కిలోల గంజాయి చాక్లెట్లు స్వాధీనం

మామిళ్లగూడెం, జనవరి 30: చాక్లెట్ల మాటున గంజాయిని తరలిస్తున్న ఓ ఇద్దరు మహారాష్ట్ర మహిళలను ఖమ్మం టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్-2 సీఐ రాజిరెడ్డి కథనం ప్రకారం.. మహారాష్ట్రలోని ఔరంగాబాద్‌కు చెందిన ఇద్దరు మహిళలు ఇటీవల ఒడిశా వెళ్లారు. అక్కడి నుంచి ఏపీలోని చింతూరుకు చేరుకున్నారు. అక్కడ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి పకడ్బందీగా ప్యాక్ చేసిన 8 కిలోల గంజాయిని, చాక్లెట్లుగా మార్చిన మరో 3 కిలోల గంజాయి ప్యాకెట్లను తీసుకొని బస్సులో భద్రాచలం చేరుకున్నారు. అక్కడి నుంచి మరో బస్సులో హైదరాబాద్‌కు బయలుదేరారు. సోమవారం రాత్రి ఆ బస్సు ఖమ్మం సరిహద్దులోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్దకు చేరుకోగానే.. సీఐ విజేందర్ ఆధ్వర్యంలో జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు ఆపి తనిఖీ చేయగా.. రాఖీ గణేశ్ చౌహాన్, బాలీ వసంత్ సూలంకే అనే ఇద్దరు మహిళల బ్యాగుల్లో గంజాయిని గుర్తించారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.2.50 లక్షల వరకు ఉంటుందని పోలీసులు తెలిపారు. చాక్లెట్లుగా మార్చిన గంజాయి ప్యాకెట్లపై చార్మినార్ గోల్డ్ పేరుతో లోగో ఉన్నదన్నారు.

యూపీ నుంచి 560 గంజాయి చాక్లెట్లు

- రూ.5 కొని ఎక్కువ రేటుకు అమ్మకం
- అస్సాంవాసి అరెస్టు, చాక్లెట్లు స్వాధీనం

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): పాన్‌షాపుల్లో గంజాయి చాక్లెట్లు అమ్ముతున్న అస్సాంవాసి హిలాలుద్దీన్ ముజుందార్‌ను టీఎస్ న్యాబ్, గచ్చిబౌలి పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎక్స్‌ప్రెస్‌బీ కొరియర్ సర్వీసెస్ ద్వారా ఉత్తర ప్రదేశ్‌లోని లక్నో నుంచి 'ముక్కా నం.1' అనే బ్రాండ్ కలిగిన 'అయుర్వేదిక్ ఔషధి' చాక్లెట్స్‌ను ఆర్డర్ పెట్టి.. ల్యాబ్‌కు పంపగా అవి గంజాయి చాక్లెట్లుగా తేల్చారు. 2021లో అస్సాంలోని హైలకడి నుంచి హైదరాబాద్‌కు వలస వచ్చిన హిలాలుద్దీన్ నానక్‌రామ్‌గూడలోని పాన్‌షాపుల్లో పని చేశాడు. 2022లో నానక్‌రామ్‌గూడలో సొంతంగా పాన్‌షాప్ ప్రారంభించి.. అడ్డదారుల్లో గంజాయి, గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్నాడు. తానుంటున్న ప్రాంతంలో గంజాయి చాక్లెట్లకు ఉన్న డిమాండ్‌ను బట్టి.. అక్రమంగా వ్యాపారం మొదలు పెట్టానని, ఆన్‌లైన్‌లో చాలాసార్లు చాక్లెట్లు ఆర్డర్ చేసి, విక్రయించినట్టు పోలీసు విచారణలో ఒప్పుకున్నాడు. ఆన్‌లైన్‌లో ఒక చాక్లెట్‌ను రూ.5 కొని అతడు బయట భారీ ధరకు విక్రయిస్తున్నట్టు టీఎస్ న్యాబ్ పోలీసులు గుర్తించారు. పాన్‌షాపుల్లో, కిరణా షాపుల్లో విక్రయిస్తున్నట్టు టీఎస్ న్యాబ్ పోలీసులు గుర్తించారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం హిలాలుద్దీన్‌పై నిఘా పెట్టిన పోలీసులు.. 2.800 కేజీల బరువున్న 560 గంజాయి చాక్లెట్లను కొరియర్ ద్వారా ఆర్డర్ చేసి, రిసీవ్ చేసుకుంటుండగా అదుపులోకి చేసుకున్నారు. వాటిని లోకి తీసుకున్న సీఐడీ పోలీసులు.. విచారణ నిమిత్తం లక్ష్మణ్‌ను హైదరాబాద్‌కు తరలించారు. దీంతో భీంగల్ కేంద్రంగా లైసెన్స్‌లు లేని ట్రావెల్స్ నిర్వాహకుల్లో భయం మొదలైంది. గతంలో పొట్టకూటి కోసం గల్ఫ్ వెళ్లే కార్మికులే టార్గెట్‌గా నకిలీ పత్రాలను సృష్టించి, పాస్‌పోర్టులు ఇప్పించినట్టు విచారణలో తేలింది. లక్ష్మణ్ అరెస్ట్‌తో ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న అధికారులు, పాస్‌పోర్టుల ఏజెంట్ల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. నకిలీ పాస్‌పోర్టు కేసులో సీఐడీ కస్టడీ ముగియడంతో 13 మంది నిందితులను సోమవారం నాంపల్లి కోర్టులో హాజరుపర్చారు. కోర్టు నిందితులందరికీ రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు. కస్టడీ సమయంలో నిందితుల నుంచి సీఐడీ అధికారులు కీలక సమాచారాన్ని సేకరించారు.

పాస్‌పోర్టుల కేసులో మరొకరు అరెస్టు

- సీఐడీ అదుపులో ఎస్సీ ఏఎస్సై
- 14కు చేరిన అరెస్టులు

హైదరాబాద్, జనవరి 30 (నమస్తే తెలంగాణ): నకిలీ ధ్రువపత్ర